

# కవిత 2012

సాహితీమిత్రులు
విజయవాడ.

# కవిత - 2012

సంపాదకులు

**డా॥ పాపినేని శివశంకర్**

**దర్భశయనం శ్రీనివాసాచార్య**

సాహితీమిత్రులు
విజయవాడ.

**KAVITHA - 2012**
A Collection of Poems of the Year 2012

*Released By* : **Devipriya**
1 May 2013 at Vijayawada

*First Edition* :
May 2013

*Cover Painting :*
*'Padmasri' S.V.Rama Rao, USA*

*Cover Design :*
A. GIRIDHAR

*Published by*
**SAHITI MITRULU** - VIJAYAWADA
28-10-16, Maszid Street, Arundalpet,
Karlmarx Road, VIJAYAWADA - 520 002
Ph. : 0866 2433359, Cell : 9490634849

*For Copies*
**Navodaya Publishers**
Karl Marx Road, Vijayawada - 2 Ph. 0866 2573500
**Navodaya Book House**
Kachiguda, Hyderabad
**Prajasakti Book House,**
Chikkadapally, Hyd, and its branches in A.P.
*e book : www.kinige.com*

*Printed at*
**Sri Sri Printers**
VIJAYAWADA - 520 002
Cell : 9490 634849

₹ : **120**
**$ : 12**

# తొమ్మిదేళ్ళ అనుబంధం...

మనిషిని పరిపూర్ణంగా, సమగ్రంగా అర్థం చేసుకోవాలంటే అనివార్యంగా మనం కవిత్వాన్ని ఆశ్రయించవలసి వుంటుంది.

మనిషిలోని మానుషత్వం కవిత్వంలో ప్రకటితమవుతుంది. కవిత్వం ద్వారా పరిపుష్టమవుతుంది. యుగయుగాలు, దేశదేశాల మనుషుల సుఖదుఃఖాలు, జయాపజయాలు, ఆరాట పోరాటాలు, అంతస్సంఘర్షణలు, ఉత్థానపతనాలను కవిత్వం కళ్ళకు కట్టినట్టు చిత్రిస్తుంది. నిజానికి మనిషిలోని మానుషత్వపు చరిత్రే కవిత్వ చరిత్ర. మానవ జీవన సారాన్నీ, రూపాన్నీ వివిధ స్థాయిల్లో అత్యంత శక్తివంతంగా అభివ్యక్తం చేయగలిగింది ఒక్క కవిత్వం మాత్రమేనని మనం నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. ఏ దేశానికి చెందిన వాడయినా, ఏ కాలానికి చెందిన వాడయినా మానవ సంవేదనని మనం కేవలం కవిత్వం ద్వారా మాత్రమే తెలుసుకోగలం. ప్రపంచంలోని ఏ జాతి జనుల హృదయనాళ స్పందననయినా ఆ జాతి సృష్టించిన కవిత్వంలో మాత్రమే మనం స్పష్టంగా గుర్తించగలం. కవిత్వంతో మనం అనుబంధాన్ని కొనసాగించటమంటే మొత్తంగా మనం మానవత్వంతో అనుబంధాన్ని పెంచుకోవడమే.

మిగిలిన అన్ని సాహితీ రూపాలకన్నా కవిత్వం అత్యంత ప్రాచీనం. ఇది అందరూ ఆమోదిస్తున్న ఒక వాస్తవం. అయితే ఒక్క కథని మాత్రమే కుడీ ఎడంగా కవిత్వమంత ప్రాచీనమయినదిగా భావించవచ్చు. వందల వేల సంవత్సరాలు ఈ రెండు ప్రక్రియలు కలిసి కొనసాగాయి. అయితే కవిత్వం మన మాతృభాష అంత సహజంగా వుంటుంది. అమితమయిన ఆనందంలోనూ, భరింపశక్యం కాని దుఃఖంలోనూ మనిషి తన మాతృభాషనీ, కవిత్వాన్నీ సమీపిస్తాడు. అనగా మానవీయ భావనల అభివ్యక్తికి అత్యంత ఆత్మీయమయిన మాధ్యమం కవిత్వం.

మహాకవి శ్రీశ్రీ స్ఫూర్తితో రూపం దాల్చిన సాహితీమిత్రులు, విజయవాడ అందుకే ఈ రంగాన్ని తన కార్యక్షేత్రంగా ఎంచుకుంది. అవాంతరాలు ఎన్ని ఎదురయినా అవిచ్ఛిన్నంగా ముందుకు సాగిపోతున్నది. క్రమం తప్పకుండా కవితా వార్షికలను ప్రచురిస్తున్నది. ఇది సాహితీమిత్రులు సగౌరవంగా, సవినయంగా సమర్పిస్తున్న తొమ్మిదో కవితా సంపుటం. ఇది ఒక మహా సంకల్పం. సహృదయులయిన మీ అందరి ఆశీస్సులు, చేయూతా నిరంతరం మాకు అవసరం.

కవులకు అధ్యయనం అవసరం. మరీ ముఖ్యంగా ఇతర కవుల రచనల్ని కొనుక్కుని మరీ భద్రపరచుకోవటం కవితాప్రియులందరూ తప్పనిసరిగా ఆచరించవలసిన సత్సంప్రదాయం. ఇది యేదో వ్యాపార ప్రయోజనం కోసం అంటున్నది కాదు. కవిత్వాన్ని కలకాలం కాపాడుకోవటం కోసం, అనుభవ పూర్వకంగా చెబుతూన్న కఠిన వాస్తవం. తెలుగు కవితా సంపుటాల్ని కొనండి – తెలుగు కవిత్వానికి జీవం పోయండి. ఇది మా నినాదం. మా మనసు లోతుల్లోంచి వస్తూన్న వినతి.

ఎప్పటిలాగే, ఈ యేడాది కూడా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి 'కవిత–2012' వెలువరించటానికి సహకరించిన సంపాదక ద్వయం డాక్టర్ పాపినేని శివశంకర్, దర్భశయనం శ్రీనివాసాచార్యలకు కృతజ్ఞతలు కేవలం లాంఛనం కోసమే. వాళ్ళిద్దరూ వాస్తవానికి సాహితీమిత్రులు, విజయవాడ నుంచి విడదీయలేని విశిష్ట భాగస్వాములు.

అలాగే ఈ ఏడాది 'కవిత–2012' కు ఎంపికయిన కవులందరికీ మా కృతజ్ఞతలు..

శుభాకాంక్షలతో...

సాహితీమిత్రులు

Regd. No. 48/2012/IV విజయవాడ.

# స్పందన - సృజన

డా॥ పాపినేని శివశంకర్

*Every child is an artist, the problem is staying*
*an artist when you grow up.* – ***Pablo Picasso***

'కళ్ళుంటే ఉంటే చూసి, వాక్కుంటే వ్రాసీ' అన్నాడు మహాకవి శ్రీశ్రీ. ఎవరూ చూడలేనివి చూడగలగటం, ఎవరూ రాయలేనివి రాయగలగటం మనిషిలో సృజనాత్మకతకి సంబంధించినవి. శ్రీజ అనే పాఠశాల చదువరి దేన్ని చూసి, ఏమి వ్రాసిందో చూడండి.

*'అమ్మ తుడుపుతుంది చెడును*
*పొరపాట్లను తుడుపుతుంది రబ్బరు*
*నల్లబూడిదను తుడిపి*
*తెల్లకాంతిని వెలిగిస్తుంది రబ్బరు*
*రబ్బరు, రబ్బరు, తెల్లని రబ్బరు'*

పెద్ద పెద్ద విషయాల మీద గంభీరమైన కవిత్వం వ్రాయటం ఒక రకంగా తేలిక. చిన్న చిన్న సంగతుల మీద రాయటం చాలా కష్టం. ఒకానొక అవధానంలో కలం పాళీ మీద సీసపద్యం చెప్పమన్నప్పుడు తిరుపతి వేంకటకవులంతటి ఆశు కవులే కాస్త ఆలోచించాల్సి వచ్చింది. ఈ చిన్నారి తెల్ల కాగితాన్ని జీవితంతో, దానిమీద తప్పుల నల్లదనాన్ని బ్రతుకులోని చెడుతో అన్వయించింది. 'మనం చేసే చెడును తుడపడానికి రబ్బరు ఉందా?' అని ప్రశ్నించుకొని 'మనం చేసే మంచి పనులే చెడును తుడపడానికి ఉపయోగపడే రబ్బరు' అని లోతైన చూపుతో ముగించింది. నిసర్గమైన సృజనాత్మకత అది.

ఈ సృజనాత్మకతకి పునాది ఏది? చిరుగాలికి సైతం చిగురుటాకు చలిస్తుంది. కొలను అలలు కూడ మనసులో మల్లెల మాలలూపుతాయి. అదే సహజస్పందన.

ప్రకృతి తనలోని చరాచర రూపాల ద్వారా అశేషమైన నమూనాల నిచ్చింది. వాటికి రంగు రూపు, కొలత ఉంటాయి. కవి గాని కళాకారుడు గాని ఆ మూలసంపదనుంచే తన మూలకాలు గ్రహిస్తాడు. వాటిని దృశ్యాలుగా, ప్రతీకలుగా, సంకేతాలుగా మలుచుకొంటాడు. అందుకెంతో ఊహాశక్తి ఉండాలి. ఊహే సృజనకి ప్రారంభం అన్నాడు బెర్నార్డ్ షా. ఊహని కళగా మలచగలిగే కల్పనాశక్తి కావాలి. దానికి చక్కని రూపం ఇవ్వటానికి చిక్కని భాష, భావపద చిత్రాలు ఎట్లాగూ అవసరమే.

స్పందనాశీలం ఉన్నప్పుడు రెక్క చిరిగిన సీతాకోక చిలక రాతిమీద పడినప్పటి 'నిశ్శబ్ద విషాదధ్వని' వినగలడు కవి. తనలోని 'చెట్టు చిగిరింత' గమనించగలడు. 'కొండగోగుల రేలపాట'కు చెవియొగ్గగలడు. రామప్ప 'ఉలి కళ'లోని కళకళ దర్శించగలడు. ఆకలిగొన్న పావురాళ్లకి నాలుగుగింజలు వేస్తున్న పాపలో ఆ స్పందనాశీలమే కదా కదలాడుతున్నది? అదే కదా మగవాళ్ల 'మృగ – తృష్ణ'ని ప్రశ్నిస్తున్నది?

సృజనశీలికి 'కల్లోల కడలిలో అలల కవాతు' కనపడుతుంది. 'ఎండ కూడా పండువెన్నెలే' అవుతుంది. పాట 'ప్రాణప్రవాహ'మవుతుంది. 'విరబూసే కలలకు అలసట' లేదని ఒక ప్రాకృతిక భావుకురాలు భావిస్తే, 'విత్తనాలవుతున్న మనుషుల్ని, మనుషులవుతున్న విత్తనాల్ని' ఒక విప్లవ సృజనకారుడు గుర్తిస్తాడు. కలం యోధుడిలో 'ఉద్యమ నెలరేడు'ను కనుగొంటాడు. ఆ స్పందనకి, సృజనకి ఈ సంకలనం ఒక అద్దం.

ఈ తరళత్వాన్ని, సృజన తత్వాన్ని మొద్దుబార్చే పరిస్థితుల మధ్య ఇవాళ కవి నిలబడి ఉన్నాడు. పికాసో అన్నట్టు శ్రీజ బాల్యంలోని సృజనాత్మకత నిండు జవ్వనంలోను మిగిలిఉంటుందా అన్నదే సమస్య. యాంత్రికమైన చదువులు, ఆందోళన నిండిన ఉద్యోగాలు, ఆర్థికదాహాలు, వ్యక్తులు హోదాలుగా మారిపోవటాలు, అధికార దర్పాలు, అమానవీయతని అలవాటు చేస్తున్న మొరటు దృశ్యమాధ్యమాలు మొదలైనవెన్నో మనిషిలోని సున్నితమైన స్పందనాతంత్రుల్ని తెంచివేస్తున్నాయి. సృజనపుష్పాన్ని చిదిమేస్తున్నాయి. ఆ మాయపొరల్ని ఎప్పటికప్పుడు ఒలుచుకోవాలి. వంచనావిద్యని అవిద్య చెయ్యాలి. కలలతో, కళలతో జీవితమృదుత్వం కాపాడుకోవాలి.

*గుంటూరు 25 ఏప్రిల్ 2012*

ఇదీ వరుస....

తొమ్మిదేళ్ళ అనుబంధం...


| | | |
|---|---|---|
| స్పందన - సృజన | 5 | డా॥ పాపినేని శివశంకర్ |
| ఒకానొక కవి సమయం... | 9 | డా॥ రాళ్ళబండి కవితాప్రసాద్ |
| అగ్నిస్నానం | 10 | ఈతకోట సుబ్బారావు |
| ఎప్పటిలానే | 12 | పి. మోహన రాం ప్రసాద్ |
| కవిత్వంతో మాట ముచ్చట | 13 | యాకూబ్ |
| కొన్ని స్మృతులు ఆత్మవిశ్వాసపు ప్రకటనలు | 16 | వేముగంటి మురళీకృష్ణ |
| నుమాయిష్ | 18 | డా॥ ఎస్వీ సత్యనారాయణ |
| యానామా! నా ఆరోప్రాణమా !! | 20 | శిఖామణి |
| ఇటీవలి సంబరం | 23 | కోడూరి విజయకుమార్ |
| ఖండిత మానవుణ్ణి | 25 | నన్నపనేని రవి |
| ఉలి కళ | 28 | దర్భశయనం శ్రీనివాసాచార్య |
| డెత్ మార్ట్ | 31 | కంగార మోహన్ |
| కల్లోల కడలి | 32 | పి.ఎస్.నాగరాజు |
| వాపస్ | 34 | ఆశారాజు |
| కొలను గట్టున | 36 | వైదేహి శశిధర్ |
| కొన్ని విరామాల మధ్య | 37 | బండ్ల మాధవరావు |
| స్వాప్నిక వాస్తవికత | 39 | సి. నారాయణరెడ్డి |
| ముసాఫిర్‌కొక సందేశం | 41 | అనిశెట్టి రజిత |
| సారాంశం | 43 | ఎన్. అరుణ |
| గ్రీష్మ సుందరి | 44 | డా॥ కొండెపోగు బి.డేవిడ్ లివింగ్‌స్టన్ |
| విమోచన | 46 | శిఖా ఆకాష్ |
| ఉద్యమ నెలరేడు | 48 | పైడి తెరేష్‌బాబు |
| మేకింగ్ ఆఫ్ ఎ పొయెమ్ | 51 | రమణ జీవి |
| ఆపకు కన్నీటిని.... | 53 | శారదా అశోక వర్ధన్ |
| అరణ్యం | 55 | అన్నవరం దేవేందర్ |
| అతనొక చెట్టు | 57 | చిత్తలూరి సత్యనారాయణ |
| ఆన | 59 | కోసూరి రవికుమార్ |
| కవ్వం | 61 | మంత్రి కృష్ణమోహన్ |
| నేను - కొన్ని అక్షరాలు - ఒక గమ్యం | 63 | మద్దికుంట లక్ష్మణ్ |
| పోరు మొక్కలు | 64 | సిరికి స్వామినాయుడు |
| దగ్ధ హృదయం | 66 | డా॥ దిలావర్ |
| ఏదో ఒకటి | 68 | కె. శివారెడ్డి |
| తప్పని తెలుసు, కానీ | 70 | రామా చంద్రమౌళి |

| | | |
|---|---|---|
| వాగ్దానం | 72 | కె.యస్. రమణ |
| ఎండాకాలం సెలవులు | 73 | రవి వీరెల్లి |
| నేను | 74 | ముకుంద రామారావు |
| అద్దం | 75 | డా॥ ఎన్ గోపి |
| రివైండ్ | 77 | జి. లక్ష్మి |
| ఒక అమ్మ | 79 | శ్రీకాంత్ |
| చావు | 81 | డా॥ జూపల్లి ప్రేమ్‌చంద్ |
| అంతరింపూ... ఒక జలదరింపూ... | 83 | సీతారాం |
| ఎలా? | 85 | శ్రీపాద స్వాతి |
| జుగల్ బందీ | 87 | కనక ప్రసాద్ |
| కవితలు... | 89 | డా॥ పులిపాటి గురుస్వామి |
| మరొక గులాబితోట | 91 | వాడ్రేవు చినవీరభద్రుడు |
| నెత్తుటి ఊపిరి | 92 | డా॥ కత్తి పద్మారావు |
| ఎవరికెవరం ఏమౌతాం? | 94 | విమల |
| బొమ్మల రాజు | 97 | ఏనుగు నర్సింహారెడ్డి |
| చీకటికి ఓ కొత్త రంగు కావాలి | 99 | బండి సత్యనారాయణ |
| బీజభూమి | 101 | వరవరరావు |
| నా బ్లాగు... నా ఇష్టం ! | 105 | ఎ.కె. ప్రభాకర్ |
| నీడల వెలుగులు | 107 | భగవంతం |
| బ్లాక్ హోల్స్ | 109 | షాజహానా |
| ఇంకెప్పుడు నేర్చుకుంటావు ! | 111 | హెచ్చార్కె |
| చెట్టు కింది మనుషులు | 113 | పాలపర్తి ఇంద్రాణి |
| పాటకాదది ప్రాణ ప్రవాహంగానీ ! | 115 | డా॥ ఎం.బి.డి. శ్యామల |
| నవ్వే మన పత్తిచేను | 117 | రావి రంగారావు |
| ప్రేమ కట్టడం | 119 | రేణుక అయోల |
| ఆ నవ్వు నవ్వవూ.. | 121 | డా॥ కాంచనపల్లి |
| కరిగి - కన్నీరై - కిన్నెరసానై | 123 | మందరపు హైమవతి |
| నెల్లిమర్ల | 125 | మొయిద శ్రీనివాసరావు |
| ఒకడున్నాడు అనాథ | 127 | వడ్డెబోయిన శ్రీనివాస్ |
| ప్రాచీన స్మృతుల్లోంచి | 129 | కొప్పర్తి వెంకటరమణమూర్తి |
| జూలై - 28 | 132 | అరసవిల్లి కృష్ణ |
| థోకా! | 134 | జూకంటి జగన్నాథం |
| పాటల చెట్టు | 136 | డా॥ విద్యాసాగర్ అంగలకుర్తి |
| మృగ - తృష్ణ | 139 | పసుపులేటి గీత |
| రబ్బరు ముక్క | 141 | వి.శ్రీజ |

# ఒకానొక కవి సమయం...

డా॥ రాళ్ళబండి కవితాప్రసాద్

ప్రతి పదానికీ ధ్వని ఉన్నట్టే
ప్రతి పదానికీ
నిశ్శబ్దమూ ఉంటుంది
ప్రతి వాక్యానికి భావం ఉన్నట్టే
మౌనమూ ఉంటుంది
అన్నిటికీ అర్థం వెతకకు
నిశ్చలసరస్సులో రాయి విసరకు

☼

హఠాత్తుగా
ఆకాశాన్ని మధ్యలో
వంకరొంకరులుగా చీల్చారనుకో –
శబ్దం నయాగరాలా దుమికి
భూమ్మీద పడుతుంది....
అందరూ వింటారు –
అదే సమయంలో
ఒక ఒంటరి సీతాకోక చిలుక
రెక్క చిరిగిపోయి, రాతిమీద రాలిపడితే,
దాని నిశ్శబ్ద విషాదధ్వనిని
ఎవరు వింటారు?
ఒక్క కవి తప్ప ! ❖

*'ఆంధ్రప్రభ', జనవరి 30, 2012*

# అగ్నిస్నానం

ఈతకోట సుబ్బారావు

ఇలాంటి రోజొకటి వస్తుందని అనుకోలేదు
నా నేలపై నేనే బానిసగా నిలబడే రోజు
రుతువు కాలం ప్రవహించిన స్వేద సముద్రాన్ని
ఎకాఎకిని ఎడారి విస్తారం ఆక్రమించే రోజు
నా శ్రమఫలానికి గుడ్డిగువ్వ ధరపలికే రోజు
ఆరు దశాబ్దాల స్వతంత్ర జీవన సంక్రాంతిలో
నా గుడిసె నన్ను ఆకాశం కిందికి బహిష్కరించే రోజు
నా కనిష్ట కబళాన్ని కొండచిలువలాంటి అనకొండకి
స్వహస్తాలతో నేనే నోటికందించాల్సిన రోజు
అవకాశవాదపు బోరుబావులు బారెడు నోరు తెరచి
దోగాడే నా ఆశల పసిబాలల్ని నిలువునా కబళిస్తున్నా
చీకటి తెరలు తెరలుగా అవినీతి భూతం విస్తరిస్తున్నా
నా ఓటు స్వార్థానికి పునాది పీఠమై చేటు చేస్తున్నా
కిక్కురుమనలేని నా నిష్క్రియాపర్వం ముందు
నేనే దోషిలా తలవంచుకొని నిలవాల్సిన రోజు
పుట్టగొడుగుల్లా వీధికొక్క పార్టీ జెండా లెగరేస్తూ
ప్రగతి పథకాల పందేరానికి సమాయత్తమైనా
అహమహమికల, నీతి బాహ్య యుద్ధవీధిలో వొంటరినై
మూగవీణ మీటుకొంటూ నిర్వీర్యమై పోవాల్సిన రోజు
రావణ దరహాసం చేస్తున్న ప్రేమోన్మాదపు నిస్వనం
భ్రూణహత్యల కోసం కన్నవారే కసాయిలుగా మారాల్సిన దైన్యం
పైడి చూలాలిని చేజేతులా వంధ్యగా మార్చాల్సిన దుస్థితి

సర్వం వక్రమై నక్రమై నట్టడవిలో నట్టాడాల్సిన రోజు
ఇలాంటి రోజొకటి వస్తుందని అనుకోలేదు

చెట్టు పునరుత్థానం కోసం ఆకులన్నీ రాల్చుకున్నట్టు
సరికొత్త బౌద్ధిక జన్మకోసం భోగిస్నానం చేస్తున్నాను
పాతను త్యజించి ఫీనిక్స్‌లా కొత్తగా జన్మిస్తున్నాను
సంక్రాంతీ ! వొక విక్రాంత దేశంతో నన్ను మంత్రించు
భోగిజ్వాలల్లో భస్మీకరించి నూతన మానుషత్వం ప్రసాదించు! ❖

*'నది' మాసపత్రిక, జనవరి 2012*

## ఎప్పటిలానే

పి. మోహన రాం ప్రసాద్

ఎప్పటిలానే
రాత్రి
ఒక చందమామని కోటి కోటి నక్షత్రాలని
దోసిళ్ళతో తెచ్చి నాకిచ్చింది.
నేను రాత్రికి వెన్నెల్లో పెట్టి ఓ కవితనిచ్చాను

ఎప్పటిలానే
ఉదయం బోలెడు కమలా పూలని
కోనేటి నిండా పూయించి
లేతకాంతుల్ని మా పాప కళ్ళల్లో నింపింది.
మా పాప తన చిట్టిచేతులతో
ప్రతి పొద్దుకీ గోరింట అద్దింది

ఎప్పటిలానే
వసంతం
మా గున్నమావి గుబురుల్లో
చిగురాకు పచ్చని గుట్టు ఏదో దాచి వుంచింది.
దాన్ని పసిగట్టిన మా కోకిల
తెల్లారగానే పాటకట్టి ఊరందరికీ విన్పించింది ❖

*'చినుకు' మాసపత్రిక, జనవరి, 2012*

# కవిత్వంతో మాట ముచ్చట

యాకూబ్

నిన్ను కలిశాకే
నా మనో ఉద్యానవనంలో పూలు పూచాయి
సరస్సులోని కలువలు విప్పారాయి
దారినిండా పసుపు పూల ప్రేమగీతాల దొంతర

నీ జ్ఞాపకాల తెమ్మెర తాకగానే
దేహం జీవనకాంక్షలా మారి
కొత్త కాంతుల్ని వెదజల్లుతుంది

ఏ జన్మల అనుబంధమో
నీ సమక్షంలో తల్లిని చేరిన బిడ్డలా
ఉప్పొంగుతాను
నీ నిమిరే చేతుల మధ్య
ఆత్మవిశ్వాసంలా ఇమిడిపోతాను

నా నుంచి నువ్వు దృష్టి మరల్చినప్పుడల్లా
అలిగి భూమ్మీద ఏడ్పు గొంతుతో పొర్లాడుతాను
నా అలసటల్లో సేదతీర్చే నీ ఊహ
అమృతబిందువుకన్నా శ్రేష్టం!

సతతం నాలోని చెట్టు చిగురింతకు
పత్రహరితాన్ని అద్దే ప్రకృతివి నువ్వు –
‘నీ కోసం నేనున్నాను’ అనే మాటల్ని
పదేపదే వల్లెవేసుకుంటూ
ఊరట పడుతుంటాను

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1735**

* * *

Read other books by Sahiti Mitrulu @

**http://kinige.com/kbrowse.php?via=author&name=Sahiti+Mitrulu&id=56**